విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

పత్రికా ప్రకటన **తేది.07.01.2021.**

స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ తెలంగాణ మద్యం విక్రయిస్తున్న ఇద్దరు నిందితుల అరెస్ట్

స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఆధ్వర్యంలో విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., మరియు ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో కమీషనర్ శ్రీ వినిత్ బ్రిజ్‌లాల్ గార్ల ఆదేశాల మేరకు అక్రమ మద్యం, ఇసుక అక్రమ రవాణా మరియు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నియంత్రణలో భాగంగా విజయవాడ నగరంలో వివిధ ప్రాంతాలలో స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించడం జరిగింది.

ఈ క్రమంలో భాగంగా చట్ట వ్యతిరేకంగా తెలంగాణ మద్యంను అక్రమ మార్గం గుండా తీసుకొని వచ్చి విక్రయిస్తున్నట్లు విజయవాడ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులకు సమాచారం వచ్చింది. దీనిపై ఎస్.ఇ.బి. ఏ.డి.సి.పి. శ్రీ మోకా సత్తిబాబు గారి పర్యవేక్షణలో ఎస్.ఇ.బి. సిబ్బందితో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ది. 07. 01. 2021వ తేదీన గన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని ముస్తబాద్ గ్రామంలో తెలంగాణ మద్యంను విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 223 మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

అనంతరం పట్టుబడిన నిందితులను తదుపరి దర్యాప్తు నిమిత్తం గన్నవరం పోలీస్ స్టేషన్‌లలో వారికి అప్పగించడం జరిగింది.

ఈ తనిఖీలలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ శ్రీ హనీష్, ఎస్.ఐ శ్రీ సుబ్రహ్మణ్యం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

--×--